స్కెచ్

# వృథా అయిన వ్యథ

మ సూ నా

లక్ష్మణరావు వస్తాడు.

ఆఁ లక్ష్మణ్రావా!

ఎందుకు? తనని చూడ్డానికా? లక్ష్మణ్రావే! నిజంగా!...

తనూ లక్ష్మణరావూ ఎనిమిదేళ్ళు అతిసన్నిహితంగా యిరుగుపొరుగున గడిపేం. తమ కుటుంబానికి ఎంతో సహాకరించాడు. లక్ష్మణరావు నా జీవితంలో మరచిపోలేని అనుభూతుల దివ్యమూర్తి లక్ష్మణ్...

ఆలోచిస్తూన్నది... సరసిజ

ఈ తన పుట్టినింట, చిన్నతనమంతా గడపిన యీ వూర్లో ప్రతిచోటూ తనకూ లక్ష్మణరావుకూ ఉండే బాంధవ్యం గుర్తుకుతెస్తుంది.

ఎన్నాళ్ళకు కలుస్తున్నాం మళ్ళా! మూడేళ్ళ క్రితం ఒకదఫా వచ్చాయిక్కడికి. వచ్చి, రెండురోజులే వున్నాం. ఆయనా నేనూ కలసే మళ్ళా వెళ్ళిపోయాం. వారు విడచివుండరు. అమ్మా నాన్నే తనని చూడ్డానికి అక్కడకు వస్తూంటారు. అయినా యీమారు ఆయన తన కోరికతీర్చారు. కన్నవారింటికి పంపారు కొన్నాళ్ళుండిరమ్మని.

సరిగా యిప్పుడే లక్ష్మణరావు వస్తున్నాడని తెలిసింది.

లక్ష్మణరావుకు ఉద్యోగరీత్యా యీ వూరు విడవటం, తనకు పెళ్ళి అయి అత్తవారింటికి నడవటం రెండూ వరుసరోజుల్లోనే జరిగిపోయాయి-ఆ ఆరేళ్లతర్వాత లక్ష్మణ్‌నిచూడటం ఇదే-ఇక్కడే! ఈ మా స్మృతుల మధుర సంగీతంతో యెలా వేగటం! యీ లాభించని తాత్కాలిక ఆనందపు క్షణాలను చేతులారా మళ్ళా విడచిపోయేదీ తెలిసి ఎందుకు కోరడం? నవ్వుకుంది.

యిదేమిటిది. యిలా వాపోవటం? యిదేం విషాదం. లక్ష్మణరావు వస్తున్నాడంటే తనకోసం ఆ... తనకోసమా... నిజమా... ఏలా?

డాబామీంచి దిగిపోయి యింట్లోకి వచ్చింది. అమ్మ వంటయింట వుంది. చెల్లెలు పాపకు పాలు పడుతూన్నది. తమ్ముళింకా ఆటల నుంచి రాలేదు. నాన్న యింకా కచేరీ కాగితాల గుట్టల్లోంచి ఊడిపడలేదు. "పాపను ఆడించు చెల్లాయ్" అంటూ పెరటిలో తోటలోకి నడచింది... ఈ తోటలో తామే వేశాం -తనూ లక్ష్మణ్ గులాబీ అంటు స్కూలునుండి అడిగి తెచ్చి పాతేం- ఆ రేల్‌మరం కూడా అప్పుడే తెచ్చాం పశువులు పడకుండా కంచె వేయించినది తామే. తర్వాతే అమ్మ పాదులు అన్నీ వేసింది. యింత అందం పెరటికి తెచ్చినవాళ్లం లక్ష్మణరావూ తనే...

నడుస్తూ జామచెట్టు దగ్గరకువచ్చింది సరసిజ. చుట్టూ మల్లె కుదుళ్లు అయిదారున్నాయి. రెండు మల్లెలు త్రుంచి తల్లో పెట్టుకుని కూర్చుంది...

మల్లెమొగ్గలు. తనకోసం మల్లెలు ఎన్ని కొని తెచ్చేవారు. ఆయనకు మల్లెపూలంటే యెంత యిష్టం!ఆయనకు ఎన్నో ఇష్టం-కాని యిష్టముండే వన్నీ చేయలేకపోయేవారు. లక్ష్మణరావూ తనూ అనుకునేవాళ్లం-అనుకున్నవి ఎన్నో జరగలేదు!

విద్యావంతులైన కన్యలు సంఘంలో అరమరికా, బిడియమూలేకుండా తిరుగుతారనుకునే వాళ్లం. నేను అర్నెల్లకోదఫా ఆయనతో బాహ్య ప్రపంచంలోకి కల్సివెళ్ళటం పడే ఎప్పుడూ ఆయనకు పనే-ఎప్పుడూనాకు యింట్లో చాకిరీయే.

ప్రపంచక వర్తమాన సమాచారాలు తెల్సుకుంటూ వుండాలని, పత్రికలు, పుస్తకాల చదువుతూండాలనీ, సభలకు వెళ్తుండాలనీ, నాగరికతతో అభ్యుదయం సాధించాలనీ మేం కల్సి వుండే చివరిరోజుల్లో లక్ష్మణరావు అంటూండేవాడు.

ఇంచుమించు యిలాగే యింకొంచం మించే

డొక అందగత్తె తారసిల్లిందట... దానినాయన తిరస్కరించారట అంటూ కథలల్లగలమా...అని ఉపన్యసిస్తూ బావకేసి చూశాను. తననుమించిన ఉపన్యాసకుణ్ణి కావాలని నేను యత్నిస్తానని ఆయనకు శంక...చాల్లే...అంత ఎందుకు వాగుతావు...క్షేత్రయ్యపదాలు అభినయ సాహిత్యానివి అన్నావు చాలు...కవిచౌడప్పశతకము ఘనమైన భగవద్గీత అని ఎవరుచెబుతారు?...దానికింత రభస ఎందుకు?... అన్నాడుబావ... అది పొరబాటు. కవిచౌడప్ప శతకానికి క్షేత్రయ పదాలకు హస్తిమశకాంతరం భేదం... సంగయ్య అన్నాడు. బావకిక ఆగ్రహం చక్కావచ్చింది?... ఒరేయ్! విమర్శకశ్రేణికి చెందనివాళ్లుకూడాకూస్తే ఎలారా? సంగయ్యా? నువ్వు రసగంగాధరం చదివేవా? ఓబయ్యా! నీకు సాహిత్యదర్పణం ఎలా ఉంటుందో తెలుసా?...అని కండ్లెర్రజేశాడు. ఏదైనా మాట్లాడితే ఇదొకటి. అవ్విచదివావా? ఇవ్విచదివావా? అన్నీ చదివితే మౌనమే కల్గుతుంది. ఈ చెత్తసరుకుతో మాట్లాడమంటే మాట్లాడుతామా? అనేకమంది "మరునిల్లు" అని ఉదహరించేవారే...ఏమిటో...ఈసడింపు. చలంగారినడిగితే చెప్పేవారు... వారేయాశ్రమంలో ఉన్నారో... బూతుసినీమాలుచూస్తూ, బూతునే ఉచ్చరించుకుంటూ తిరిగే నేటి సంఘానికి క్షేత్రయ్య పదాలలో అశ్లీలం కనబడడం అదృష్టమే...ఆచార్యులు గొణిగాడు...

అశ్లీలం మనమనుకుంటే ఆవిర్భవిస్తుంది... మొన్న 14 జూన్ ఆదివారంలో మద్రాసు రేడియోనుంచి 'రేడియో అన్నయ్య-అక్కయ్యలు' పిల్లల కార్యక్రమము నడుపుతున్నారు. మా రేడియోదగ్గర పిల్లలు, స్త్రీలు గుంపుచేరి విన్నారు. ొలిగా అక్కయ్య అన్నారు. రాజమండ్రి ంచి ప్రసాద్ ఉత్తరంవ్రాశాడు. మద్దెలవాయి ్చడట మన ప్రోగ్రాముకువచ్చి. మద్దెల అక్కడ ొరుకుతుందా నేను తెచ్చుకోవాలా అని ్రాశాడు అని. అన్నయ్య సమాధానించారు. మద్దెల తెచ్చుకుంటే నేమంచిది. ఈ రోజులలో ఎవరిమద్దెల వారే వాయించుకుంటే మంచిది అని. ఆ మాటలు ఎలా అశ్లీలాన్ని ధరించాయంటే... మా రేడియోదగ్గరఉన్న ఆడాళ్లు ఒక్కసారి వెళ్ళిపోయేరు. అయితే అక్కయ్య అన్నయ్యలు అశ్లీలాన్ని బాలురకు వినిపిద్దామని ఆదర్శంతో ఉన్నారంటామా? అదొకటయిం. అంటూ ఉదహరించాడు సంగయ్య.

బావలేచి ప్రయాణాని కుద్యమించాడు. ఐతే "సీరపాణిగారి వాదన సరియైనది కాదు" అనే తీర్మానాని కంగీకరించరా అన్నాను. వెంగయ్య ససేమిరా వీలు లేదన్నాడు...బావ తటస్థంగా ఉన్నాడు. మీరందరు సాహిత్యవేత్త లనుకున్నాను. రసరాట్టులనుకున్నాను. శృంగారాన్ని భోంచేసే సామర్థ్యం మీలో నశించిందనుకోలేదు. దూషణకు దిగాడు సంగయ్య.

బావ తిరగబడ్డాడు...ఒరేయి! ఇక యీ చర్చ మానండి...చాతనయితే నాల్గు పత్రికలలో వ్రాసేయండి...మీకు పేరు రావచ్చు... అలాటి నమ్మకాలు నాకు నిండుకున్నాయి... నేటి విమర్శనలేమిటి? నేటి ప్రతి రచన కుహనా వాతావరణంలోనే ఉన్నాయి...చెలామణీ అవుతున్నాయి...అన్నాడు.

ఆరోపణ సబబుగా లేదన్నాను నేను. మళ్ళా పూర్వపు వాయింపే...శివభారతం గడియారం వారిది చదివారా? అది మహారాష్ట్ర శివభారతానికి అనువాదంకాదని మీరనగలరా? శివభారతమనే శీర్షిక ఆంధ్రుడు సెలెక్టుచేయలేదని మీ రొప్పుకుంటారా? దువ్వూరి వారిది "రాణా ప్రతాపు చరిత్ర" హల్దీఘాటు కనువాదమని ఎందరు నమ్ముతారు? నిన్ననే గోపీచందుగారు రేడియోలో "దేముడిగది" అని కథ చదివారు. అది బెంగాలీ కథ కనుసరణయని వారుగాని మీరుగాని ఒప్పుకుంటారా? మహాకావ్యాలు, సామాన్య కథలుకూడా కృత్రిమంగానే ప్రచారింపబడుతున్నాయి... క్షేత్రయ్య పదాలలాటి అనుసరణలు కావు... స్వేచ్ఛా వాయువులలో వ్రాయబడ్డాయి...మన మాక్షేపించి లాభము లేదు...బావ నిష్క్రమించాడు.

నేటి చర్చలు...తీర్మానాలు...విమర్శనలు... ఇంతే కాబోలంటూ నిరుత్సాహంగా నేనూ వెళ్ళాను... వెంగయ్య నవ్వింకా దూరంగావినబడుతూనే ఉంది.